గుంటూరు వార్త



## వైకాపా రీజినల్ కో ఆర్డినేటర్‌గా మరోజిల్లా బాధ్యతలు



చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ ఇప్పటికే కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు. కాగా గురువారం పార్టీ అధిష్టానం గతంలో ఉన్న రెండు జిల్లాలతో పాటు అదనంగా గుంటూరు జిల్లాను కూడా కలిపి మొత్తం 3 జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్‌గా నియమించారు. కాగా రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డికి కూడా ఈ 3 జిల్లాలకు కో ఆర్డినేటర్‌గా నియమించడంతో 3 జిల్లాలకు ఇద్దరు రీజినల్ కో ఆర్డినేటర్లను అధిష్టానం నియమించింది.

vaartha.com

## వీరారాధన ఉత్సవాల్లో రాయభారం



కారంపూడి, నవంబరు 24ః మండల కేంద్రమైన కారంపూడిలోని పల్నాటి వీరారాదన ఉత్సవాల్లో భాగంగా గురువారం రాయభారం ఘట్టం జరిగింది. ఆనాడు మాచర్ల రాజ్యాన్ని పాలిస్తున మలిదేవరాజు, బ్రహ్మనాయుడు అడవులకు వెళ్లి అరణ్యవాసం పూర్తి చేసుకొని వచ్చి తమ రాజ్యాన్ని అప్పగించాలని అలరాజును నాగమ్మ వద్దకు రాయభారిగా పంపడమే రాయభారి ఘట్టం. వీర్ల దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం, అంకాళమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠాధిపతి బొగ్గరం విజయ్, వీరాచారవంతులు పాల్గొన్నారు. పల్నాటి చరిత్ర కథాగాదాన్ని ఆలపించారు.




## భక్తి శ్రద్ధలతో పోలీ స్వర్గం నోము

గుంటూరు కల్చరల్, నవంబర్ 24, ప్రభాతవార్త : స్థానిక సంపత్‌నగర్ శ్రీ రామనామ క్షేత్రంలోని కొలనులో గురువారం ఉదయం 4గంటల నుండి మహిళలు అరటి దొప్పల్లో దీపాలను వెలిగించి కొలనులో వదిలి సాంప్రదాయ బద్దంగా,బ్రాహ్మణులకు,పేదలకు దానాలు ఇచ్చి శ్రీ సీతారాములను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాగం వెంకట లీలా సుందరి,మస్తాన్‌రావు దంపతులు విశేషంగా



తరలి వచ్చిన భక్తులకు మహిళలకు దీపాలను కొలనులో వదిలేవారు అప్రమత్తంగా ఉండాలని సూచనలిస్తూ వారికి కావలసిన సదుపాయాలను కల్పించారు.పోలమ్మ భక్తికి మెచ్చిన పరమశివుడు ఆమెను పుష్పక విమానంపై స్వర్గమునకు తీసుకువెళ్ళే వృత్తాంతమే పోలీ స్వర్గం నోము కథ అని చెబుతూ కార్తీకమాసం అమావాస్య తరువాత రోజు పాఢ్యమినాడు ఉదయం ఈ నోము ఆచరించడం వలన విశేష ఫలితాలు కలుగుతాయని అన్నారు.

## హెచ్‌ఐవిపై ప్రజల్లో అపోహలు వీడాలి




గుంటూరు మెడికల్, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని,సమగ్ర అవగాహనతో ముందుకు సాగాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి పేర్కొన్నారు.గురువారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలోని సుశ్రుత హాల్లో గురువారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ పీజీ విద్యార్థులకు ఫార్మ,ఐసిటిసి,స్వచ్ఛంధ సంస్థలకు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ప్రమాదకర వ్యాధి సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ టి.ప్రభాకర్‌రావు,చర్మ వ్యాధుల శాఖ వైద్యులు డిఎస్ఎస్ ప్రసాద్,ప్రాజెక్టు అధికారి ఎల్.మధు తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది గాయకుడు ఘంటసాల

--ఘంటసాల శతజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుదాం

--ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపకులు కోట వెంకటేశ్వరరెడ్డి

గుంటూరు కల్చరల్, నవంబర్ 24, ప్రభాతవార్త : ఆంధ్రుల అమరగాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో తెలుగు వారందరూ ఘనంగా జరుపుకోవాలని ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక వ్యవస్థాపక




అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం స్థానిక అరండల్‌పేట అవగాహన కార్యాలయంలో ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులతో సమావేశం నిర్వహించారు.శతజయంతి ఉత్సవాల గోడప్రతులను కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వెంకటేశ్వరరెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల పాటు గాయకుడిగా మానవతావాదిగా వెలుగొందిన ఘంటసాల సాహిత్యాన్ని జీవిత చరిత్రను భావితరాలకు అందించాలన్న తపనస్ఫూర్తితో గత రెండు దశాబ్ధాలుగా అధికార పార్టీలను కలసి వినతిపత్రాలు అందజేసిన పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.ఘంటసాల పేరున కళాక్షేత్రాలు గ్రంధాలయాలు ఏర్పాటు చేయడంతోపాటు పాఠ్యాంశాలుగా ఆయన చరిత్రను ప్రవేశపెట్టగలిగితే భావితరాలకు విలువలు నేర్పిన వారమవుతామన్నారు.సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పన్నాల సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఘంటసాల సాహిత్యాన్ని కాపాడుకోవాల్సిన బాద్యత వర్తమాన సమాజానికి ఉందని చెప్పారు. గాయకులు ఘనశ్యామ్,మల్లేశ్వర రావు,శివరామయ్య,రాజశేఖర్‌రెడ్డి,పింగళి భాగ్యలక్ష్మీ,అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు గుర్తింపు నిచ్చేందుకే జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

### -జోనల్‌స్థాయి పోటీల ప్రారంభ సభలో మంత్రి రోజా

**గుంటూరు, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కళామతల్లి ముద్దుబిడ్డలకు సరైన గుర్తింపు కల్పించటం కోసమే జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు ద్వారా ఒక గొప్ప వేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్రపర్యాటక, యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతి శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. గురువారం శ్రీ




వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జోనల్‌స్థాయి పోటీల ప్రారంభ సభను మంత్రులు రోజా, అంబటి రాంబాబు , రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వంగపండు ఉషా, గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి రోజా మాట్లాడుతూ, గుంటూరు జిల్లాకు చెందిన బుర్రిపాలెం బుల్లోడు, అందాల నటుడు సూపర్‌స్టార్‌కృష్ణ, కళారంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రానికి సిఎంగా సేవలందించిన ఎన్టీఆర్ పుట్టిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన కళాకారులు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

వివరాలు మెయిన్‌లో

## ఖాళీ స్థలాలకు పన్నులు వేయడంలో జాప్యం వద్దు: ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త : ఖాళీ స్థలాలు,నివాస గృహాలకు పన్నులు వేయడంలో ఆశ్రద్ధ వహించవద్దని మున్సిపల్ చట్ట ప్రకారం పన్నులు వేయాలని ఈ సమస్యపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి తెలిపారు.గురువారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో ఎంటిఎంసీ పరిధిలోని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను పర్యటించిన సందర్భంలో ప్రజలు అనేక సమస్యలపై తనకు అర్జీలు సమర్పిస్తున్నారని అన్నారు.వాటన్నింటిని పరిష్కరించాలని అన్నారు.పెండింగ్ లేకుండా పన్నులు వేయాలని వసూలు చేయాలని సూచించారు.ఖాళీ స్థలాలు పిచ్చి మొక్కలు,మురుగునీరు పందులతో అధ్వాన్నంగా మారుతున్నాయని అన్నారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,కమీషనర్ శారదాదేవి,ఆడిషనల్ కమీషనర్ హేమామాలిని తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 24, ప్రభాతవార్త : గాంధీపార్కు అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని,కాంట్రాక్టర్‌కు పనుల వారీగా నిర్ధేశిత గడువు విధించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి నగరపాలక సంస్థ ఎస్‌ఈని ఆదేశించారు.ఈ సందర్భంగా కమీషనర్ తొలుత గాంధీపార్కును పరిశీలించి పనుల పురోగతిపై ఎస్‌ఈ కాంట్రాక్టర్‌లను అడిగి తెలుసకొని మాట్లాడుతూ గాంధీ పార్కు గుంటూరు నగరానికి కీలకమైం దని,పనులు వేగవంతం చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలన్నారు.స్థానిక మహబూబ్ నగర్‌లో నూతనంగా రూ.20లక్షలతో 584మీటర్ల నిర్మాణం చేసిన సిసి డ్రైన్‌ను కొలతలు,నాణ్యతను పరిశీలించారు. కమీషనర్ సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రతి నిర్మాణం నగరపాలక సంస్థ అనుమతి తీసుకున్నట్లు ప్లాన్ ప్రకారమే ఉండాలని, ఆదేశించారు.పర్యటనలో 51వార్డు కారొ ్పరేటర్ ముప్పవరపు భారతి,ఎస్‌ఈ భాస్కర్,ఈఈలు కోటేశ్వరరావు,కొండారెడ్డి,డిఈఈ శ్రీనివాసరెడ్డి,ఏడిహెచ్ రామారావు,ఏఈలు సేతుబాబు,రాంబాబు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పన్నుల బాదుడు, బాధలు తప్పాలంటే

## సైకిల్ ప్రభుత్వం రావాలి

### --టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

మంగళగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త : నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు కట్టలేని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఇళ్ళు కూల్చేస్తున్నాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు.నూతక్కి గ్రామంలో గురువారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన





పాల్గొన్నారు.గ్రామంలో సమస్యలు ఇంటింటికి తిరిగి స్వయంగా వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలన దారుణంగా పెంచిన ధరలు, చార్జీలు,పన్నుల గురించి ప్రజలకు వివరించారు.నియోజకవర్గ ప్రగతికోసం వేలకోట్లు కేటాయిం చామంటున్న ప్రభుత్వం ఎమ్మెల్యే అవి ఎక్కడ ఖర్చుచేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు.పేదలకు ఒక్క ఇల్లు కట్టివ్వలేని ఎమ్మెల్యే ఆర్కే,నూతక్కి గ్రామంలో ఇళ్ళు తొలగించేందుకు ప్రయత్నాలు చేయడం దురా ర్మర్గమైన చర్యగా పేర్కొన్నారు.బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి పోరాడుతుందని హామీ ఇచ్చారు.పన్నుల బాదుడు,ప్రజల బాధలు పోవాలంటే సైకో ప్రభుత్వం పోయి సైకిల్ సర్కారు రావాలని పిలుపునిచ్చారు.

## నగరాభివృద్ధిపై అసత్య ఆరోపణలా?

### --అభివృద్ధి పై చర్చకు నేను సిద్ధం: -తెదేపా నేతలకు మేయర్ కావటి సవాల్



గుంటూరు, నవంబర్ 24, ప్రభాతవార్త : వైసీపీ పేదలను ఆదుకునే ప్రభుత్వమే కానీ...ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు అన్నారు.డొంకరోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించకుడా అన్యాయం చేశారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో డొంకరోడ్డు బాధితులతో కలసి గురువారం మేయర్ తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరిట దోచుకొని దాచుకోవడంతో సరిపెట్టిందని,తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత తాము ఎంత అభివృద్ధి చేశామో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు.తమపై అసత్య ప్రచారం చేసి టిడిపి పబ్బం గడుపుకుంటుందని,టిడిపిని ప్రజలు నమ్మరని అన్నారు.మైనార్టీ దినోత్సవం రోజు స్వయంగా సీఎం జగన్ శంకర్‌విలాస్ ఫ్లైఓవర్ నిర్మిస్తామని చెప్పారని,ఆ పనులు ప్రారంభమయ్యే లోపే డొంకరోడ్డుని పూర్తిచేసేందుకు సిద్దమైనట్లు తెలిపారు.ఈ క్రమంలో ఎవరికి అన్యాయం చేయకుండా నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటూమని భరోసా ఇచ్చారు.గుంటూరు నగరాభివృద్ధి పై టిడిపితో బహిరంగంగా చర్చించడం కోసం సిద్దంగా ఉన్నామని,దమ్ముంటే టిడిపి నేతలు చర్చలకు రావాలని సవాల్ విసిరారు.

### పోలెండ్ సదస్సుకు ఎస్ఆర్ఎం విద్యార్థిని ఎంపిక

మంగళగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త : ఈనెల 29,30తేదీల్లో పొలెండ్‌లోని వార్సా యూనివర్సిటీలో జరిగే ప్రతిష్టాత్మక బయోటెక్నాలజీ సదస్సుకు ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధక విద్యార్థిని శరణ్య శేఖరన్ ఎంపికయ్యారు.ప్రపంచ దేశాలన్నీ మైక్రోబయాలజి ఫాదర్‌గా కొనియాడే ప్రఖ్యాత శాస్త్రవేత్త లూయి పాశ్చర్ 200వ జయంతి వేడుకల్లో భాగంగా పొలెండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వార్సా యాజమాన్యం బయోటెక్నాలజీ నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక సదస్సు నిర్వహిస్తుంది.పాశ్చర్-2022గా పిలువబడే సదస్సులో పాల్గొనేందుకు శరణ్య తయారు చేసిన 'ఒన్ హెల్త్ అప్రోచ్' ప్రాజెక్టు దోహదపడింది.ఐదు రోజులపాటు శరణ్య పోలెండ్ యూనివర్సిటీలో ఉండేందుకు వీలుగా ఆ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.ఈ మేరకు శరణ్యకు డిబిటీ ట్రావెల్ గ్రాంట్ కూడా మంజూరైందని ప్రొఫెసర్ జయశీలన్ పేర్కొన్నారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కె అరోరా,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావులు శరణ్యను అభినందించారు.

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం-మంగళగిరి-గుంటూరు జిల్లా**

లేఖ నెం.ఎ3/38/2022, తేది.24.11.2022 ఇ-ప్రోక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

శ్రీ స్వామివారి దేవస్థానమునకు సర్వహక్కు భుక్తములు కలిగి మన్నెం వారి వీధిలోని య.3-30సెంట్ల గోశాల ఖాళీ స్థలం నందు నల్లమట్టిని తోలుటకు ఇ-ప్రోక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.వివరములకు 08645-232945, ద్వారా లేదా https://apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

# తూర్పు సత్రం స్థలాన్ని 9 నెలల కాల పరిమితికే మాత్రమే లీజుకు ఇవ్వడం జరిగింది

### -గత పాలకులు కూడా ఈస్థలాన్ని లీజుకు ఇచ్చారు -లేనిపోని రాద్ధాంతాలు చేయవద్దు

**బాపట్ల,నవంబర్24,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే పనులు త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బ ందులు కల్గ కుండా ఉండాలనే లక్ష్యంతో బాపట్ల తూర్పు సత్రం స్థలాన్ని నేషనల్ హైవే కా ంట్రాక్ట్ దారులకు లీజుకు ఇవ ్వడం జరిగిందని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తెలిపారు.స్థానిక పేరం గరుడాచలం తూర్పు సత్రం స్థలంలో ఎర్పాటు చేసిన మిక ్సర్ మిల్లర్ మిషనరీలను అయన నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు సత్రం పేరం గరుడాచలం నాయుడు స్థలంలో రూ.1కోటి 48 లక్షల రూపాయలతో అపర కర్మల కొసం ఎంపికచేసిన 25 సెంట్ల స్థలంలో షేడ్‌లను,భవనాలను నిర్మించనున్నామన్నారు. దీనిలో ఒకే సారి రెండు కుటుంబాలకు చెందిన వారు కర్మకాండలు నిర్వహించుకుని సుమారు 300 మందికి పైగా కూర్చుని బోజనాలు చేసే విధంగా ఉంటుందన్నారు.అంతేకాక సత్రానికి వేనుక వైపున ఉన్న శివాలయం రోడ్డు,యాదవ పాలెం రోడ్డులను 30 అడుగుల రోడ్డుగా వేయనున్నామన్నారు.బాపట్ల పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణపనులు త్వరిత గతిన పూర్తయ్యే విధంగా కా ంట్రాక్టు దారులకు ఈ స్థలాన్ని 9 నెలల కాల పరిమితితో నెలకు రూ.30వేల అద్దె చోప్పున ఇవ్వడం జరిగిందన్నారు.అంతేకాని ఎవ్వరికి ఉచితంగా ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు.పట్టణంలో సుమారు 7న్నర కిలోమీటర్ల మేర నేషనల్ హైవే కాంట్రాక్ట్ దారులు పనలు చేయాల్సి ఉందని అంతేకాక సెంటర్‌లో రోడ్డు విస్తరణ లో బాగంగా షాపులను తొలగించామన్నారు.వారికి ఎటువంటి ఇబ్బ ందులు లేకుండా త్వరిత గతిన వారు వ్యాపారాలు చేసుకునేందుకు రోడ్డు పనులు పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో కాంట్రాక్ట్ దారులకు ఈ స్థలాన్ని అదికారులు ఇచ్చారనే విషయాన్ని గమనించాలన్నారు.గతంలో ఈ స్థలాన్ని పాలకులు కూడా లీజుకు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని అప్పుడు మాట్లాడని వారు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారో అర్ధం కావడంలేదన్నారు.అధికారులు అన్ని రకాలుగా అలోచించి మాత్రమే ఈ స్థలాని ్న నేషనల్ హైవే కాంట్రాక్టు దారులకు ఇచ్చారనే విషయాన్ని అందరూ గుర్తించుకోవాలన్నారు.ఈ స్థలం లీజు విషయంలో ఎందుకు అపోహలకు గురవుతున్నారో అర్ధం కావడం లేదన్నారు.ఎవ్వరూ అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కర్మకాండలుజరుపుకునెందుకు ఎటువంటి అటకం కల్గకుండా కాంట్రాక్టు దారులు అన్ని చర్యలు తీసుకోవాలని అవసరమైతే అ సమయంలో పనులును నిలుపుదల చేయాలని కూడా వారికి సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అద్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు,కొక్కిలిగడ్డ చెంచయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



పేరం గరుడా చలం స్థల ంలోని మిక్సర్ మిల్లర్ మిషనరీ ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి

# అర్హులైన పౌరులందరికి ఓటు హాక్కు కల్పించటమే ఎన్నికల కమీషన్ లక్ష్యం

**బాపట్ల,నవంబర్24,ప్రభాతవార్త:** అర్హులైన పౌరులందరికి ఓటు హాక్కు కల్పించటమే ఎన్నికల కమీషన్ ముఖ్య లక్ష్యమని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ ఎస్ సత్యనారాయణ అన్నారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో ఎన్నికల అధికారులు,రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల సవరణ జాబితా 2023 ముద్రణ పై గురువారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ ఓటర్ల సవరణ జాబితా ముద్రణకు అధికారులు సిద్దం కావాలన్నారు.బాపట్ల జిల్లాలో ప్రస్తుతం 12,61 లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. అందులో పురుష ఓటర్లు 6,17,264 మంది ఉండగా,మహిళా ఓటర్లు 6,43,949 మంది,ఇతరులు 74 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు.మిగిలిన ఓటర్లకు అధార్ అనుసదానం చేయాలని ఆయన సూచించారు.324 అర్టికల్ ప్రకారం పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేలా కమీషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. అదే విధంగా చట్టంలోని 325 ఆర్టికల్ ప్రకారం ఓటర్లు జాబితా స్పష్టంగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికి ఓటు హాక్కు కల్పించే బాధ్యత ఎన్నికల అధికారుల పై ఉందన్నారు. త్వరలోనే ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ ముగిస్తుందని 2023 జనవరి 5వ తేదిన ఓటర్ల జాబితా ప్రకటించటం జరుగుతుందని ఆయన వివరించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు అధికారులు పనిచేయాలన్నారు.జనాబా నిష్పత్తి అధారంగా ఓటర్ల నిష్పత్తి ఉండాలని ఆయన అదేశించారు.జిల్లాలో జనాబా నిష్పత్తి కంటే ఓటర్ల నిష్పత్తి 67 శాతం మించరాదన్నారు.ప్రస్తుతం 77 శాతం నిష్పత్తి ఉండటం పై ఆయన అరాతీసారు.నిష్పత్తిలో తారతమ్యం ఉండరాదని ఓటర్ల జాబితా నుంచి మృతుల పేర్లను తొలగించాలన్నారు. శాశ్విత ఓటర్లను విచారించి తొలగించాలన్నారు. ఓటు హాక్కు పోందడానికి 18 సంవత ్సరాలు నిండిన 36.515 మంది యువతీ,యువకులు అర్హులుగా ఉన్నప్పటికి వారి పేర్లను నమోదు చేయకపోవడం ఏమిటన్నారు. అటువంటి వారిని తక్షణమే ఓటు హాక్కు కల్పించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య జాబితాలో అధికంగా ఉండటం సంతోషదాయకమన్నారు. ఓటర్ల సవరణ జాబితా ముద్రణకు జిల్లాలో అన్ని చర్యలు తసీఉకుంటున్నామన్నారు. జిల్లాలో 1,507 మంది బిఎల్‌ఓలు వారిపై 129 మంది సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తున్నారన్నారు.29 మందిసహాయ ఎన్నికల అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఒక పోలింగ్ కేంద్రానికి 1200 మంది ఓటర్లు మించకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు తమ నివాసానికి మూడు కిలో మీటర్లు లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా ఎన్నికల కమీషనర్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. అధార్‌కార్డును అనుసందానించే ప్రక్రియ జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు,జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,వేమూరుఎన్నికల అధికారి జి.శ్రీనివాసరెడ్డి,రేపల్లె ఆర్డీవో పార్ధసారది,బాప్ల ఇఆర్‌వో టి.రవీందర్,చీరాల ఆర్‌డివో పి.సరోజిని,సహాయ ఎన్నికల అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుడు మణికంఠారెడ్డికి వీల్‌చైర్ అందజేత

**కర్లపాలెం,నవంబర్24,ప్రభాతవార్త:** మండల పరిదిలోని యాజలి దిండువారిపాలెంకుచెందిన మెడిబోయిన మణికంఠారెడ్డి సమస్య తెలుసుకున్న మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి వెంటనే స్పందించి బాదితుడి తండ్రికి వీల్ చైర్‌ను అందించారు.ఈ మేరకు వైసిపి దివా ్యంగుల విభాగం నాయకులు చల్లా రామయ్య మాట్లాడుతూ దిండువారిపాలెం గ్రామానికి చెందిన వికలాంగుడు మణికంఠారెడ్డి పుట్టుకతో నే మానసిక వికలాంగు అవ్వడం వలన ఇబ్బ ందులు పడుతున్నాడన్నాడు. ఈ నేపద్యంలో గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా దుండివారి పాలెం చేరకున్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి దృష్టికి ఈవిషయాన్ని స్థానికులుతీసుకువచ్చారన్నారు. స్పందించిన కోనా వెంటనే దివా ్యంగుడైన మణికంఠారెడ్డి తండ్రికి వీల్ చైర్‌ను అందించారన్నారు.అదే విధంగా కోనా రఘుపతి సహాకారంతో బాపట్లలో అర్హులైన దివ్యాంగులకు బండ్లు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం దివ్యాంగుల నాయకులతో కలిసి కోనా పూలమాలలు దుశ్శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వైసిప దివ్యాంగుల నాయకులు మౌలాలి,అట్ల కొండలరెడ్డి,శ్రవణం శ్రీనివాసరెడ్డి,గుంజి ఏడుకొండలు,చల్లపల్లి గోపి,తదితరులు పాల్గొన్నారు.



# బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** స్థానిక గంగానమ్మపేటలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉపాధ్యాయ అవకాశాలు చూపే శిక్షణ కేంద్రాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, గొడవర్తి సాయి హరేరామ్, జెట్టి అంకినీడు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** ఓటు హక్కు పొందడం ఎంత ముఖ్యమో, పొందిన ఓటును వినియోగించుకోవడం అంతకంటే ముఖ్యమని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ సూచించారు. స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన ఓటరు అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును పొందాలని సూచించారు. భారత ఎన్నికల కమిషన్ ఓటు నమోదుకు నాలుగు రకాలైన అవకాశాలను కల్పించిందన్నారు. ఈ అవకాశాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారానే సరైన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా దేశాభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా దేశాభివృద్ధికి ఇనుపకండరాలు, ఉక్కునరాలు కలిగిన యువత అవసరమని చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వామి వివేకానందను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్(ఎన్నికలు), సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుంకర కోటయ్య, విఆర్వోలు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** విత్తనాల దుకాణదారులు అనుమతులు లేకుండా విక్రయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి హెచ్చరించారు. మండలంలోని పలు దుకాణాల్లో గురువారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో విత్తన రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు, విత్తనలైసెన్సులు, వివిధ కంపెనీల విత్తనాలు అమ్మే అనుమతులు పరిశీలించించారు. అనుమతులు లేని విత్తనాలను అమ్మవద్దని, అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్న వాటిని నిలుపుదల చేశారు. తనిఖీలలో వివిధ కంపెనీలకు చెందిన మొక్కజొన్న, జొన్న విత్తనాలను శాంపిల్స్ తీసి ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపడం జరిగిందన్నారు. తనిఖీల సందర్భంగా ఎడిఎ తిరుమలాదేవి మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా కొనుగోలు చేసే విత్తనాలకు సంబందించిన రశీదులను తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మే దుకాణదారులను విత్తన చట్టం 1983ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. అమ్మకాలు నిలుపుదల చేసిన మొక్కజొన్న విత్తనాలు అనగా 2048కిలోలలను వీటి విలువ రూ.8.96లక్షల వరక ఉన్నట్లు చెప్పారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.1.74లక్షలు నాగేంద్రస్వామి ఆదాయం

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి వారి దేవాలయం(పుట్ట)లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు జరిపారు. దేవాలయంలోని హుండీలను తెరచి లెక్కించగా మూడు నెలల ఏడు రోజుల కాలానికి రూ.1,74,947 ఆదాయం వచ్చిందని మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మన్ వడాలశెట్టి శివనాగేంద్రమ్మ మాట్లాడుతూ అత్యంత మహిమాన్వితమైన శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. దాతలు ముందుకు రావడం ద్వారానే దేవాలయాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దేవాలయంలో చేపట్టాల్సిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. బాపట్ల ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# సూపరింటెండెంట్‌గా వాసు

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా నేలబొట్ల వాసు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తొలిసారిగా నూతంగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. మొదటి పోస్టింగ్ పొన్నూరు తహశీల్దార్ కార్యాలయమని చెప్పారు. కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు.



# భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. కార్తీక మాసంలో వివిధ రకాల పూజలు అందుకొన్న శ్రీస్వామివారికి కళ్యాణోత్సవాన్ని నిర్వహి ంచారు. మూలవిరాట్‌లను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అలంకరణను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవాలయం అర్చకులు విజితేంద్ర స్వామివారికి పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు నారికేళాలు, కథలీఫలాలు సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**అమృతలూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** వరి పంట పండించిన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నా మని ఎపి పౌరసరఫరాల శాఖ డిఎం వి శ్రీలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని తురుమెళ్ళ , అమృతలూరు, కూచిపూడి, గోవాడ, ఇంటూరు, ప్యాపర్రు ఆర్‌బికెలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసుకుని, ఈకెవైసి పూర్తయిన రైతులు తమ ధాన్యమును విక్రయించుటకు సిద్దమైన రైతుల వద్ద నుంచి గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. సాధారణ రకం క్వింటాలుకు మద్దతు ధర 2040లని, ఎ గ్రేడ్ రకం కింటాలు రూ.2060లని ఆమె తెలియజేశారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధర తగ్గకుండా అమ్ముకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో ప్యాపర్రు సర్పంచ్ జి హేమచంద్రశ్రీనివాస్, ఎఓ లోకేశ్వరి, విఎఎలు, అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి చదువులను ముందుకు తీసుకువెళ్ళేందుకు అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురవారం నందివెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులకు ఆయన శంఖుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రానున్న భావితరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఈ గదులు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పిల్లి ఉమాప్రణతి, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేడు స్కానింగ్ ప్లానింగ్‌పై అడగండి చెబుతాం చర్చా కార్యక్రమం

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** ప్రజా శ్రేయస్సు కోసం వివిధ అంశాలపై వారం వారం నిర్వహిస్తున్న అడగండి చెపుతాం చర్చా కార్యక్రమం స్కానింగ్ ప్లానింగ్‌పై శుక్రవారం సాయంత్రం 4గంటలకు స్థానిక రత్నఫార్ట్యూన్ కళ్యాణ మంటపంలో అవగాహన సదస్సు జరుగుతుందని నిర్వాహకుడు, సినీ దర్శకుడు దోనేపూడి దిలీప్‌రాజా తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వలన ప్రతి శనివారం జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని శుక్రవారానికి తాత్కాలికంగా మార్చినట్లు ఆయన పేర్కొన్నారు. రోగ నిర్ధారణలో కీలక పాత్ర పోషిస్తున్న రక్త పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్‌లపై రోగులకు ప్రజలకునన అపోహలను తొలగించి, అవగాహన కలిగించే నిమిత్తం ఈ అంశాన్ని ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సిటీ స్కానింగ్ సెంటర్ అధినేత ప్రముఖ రేడియోలజిస్టు డాక్టర్ మహ్మద్ రియాజ్‌ఖాన్, ఏమ్మార్ై స్కానింగ్ సాంకేతిక నిపుణులు షేక్ ఖాదర్ భాష చర్చలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారన్నారు. చర్చలో పాల్గొనే వారు తమ ప్రశ్నలకు ముందుగానే 9849414384కు వాట్సాప్ ద్వారా పంపించి ప్రవేశానికి అనుమతి పొందాలని దిలీప్‌రాజా కోరారు

# బర్నబాస్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### - విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె విద్యాసాగర్

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** ఇటీవల హత్యకు గురైన అంజి బర్నబాస్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు విసికె పార్టీ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె విద్యాసాగర్ చెప్పారు. స్థానిక బర్నబాస్ ఇంటి వద్ద గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బర్నబాస్ హత్యకు గురైన రోజు నుంచి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విసికె పార్టీ పోరాటం చేస్తూనే ఉందన్నారు. అందులో భాగంగా ఈ నెల 16వ తేదీన పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం, ఆ సభకు విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తిరుమావళవన్ రావడం, బర్నబాస్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం కూడా జరిగిందన్నారు. బర్నబాస్ హత్య కేసులో అసలైన నిందితులు నన్నపనేని వీరయ్యచౌదరి, కొఠారు వెంకటరమణలను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం కూడా జరిగిందన్నారు. అయితే వారిని అరెస్టు చేయడంలో పోలీసులు తాత్సర ధోరణి అవలంభిస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ఇంతవరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయకపోవడం పోలీసులు, ప్రభుత్వం నిర్లక్ష్యమే అని చెప్పారు. ప్రభుత్వం ఈ కేసు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. వేలాది మందితో ఇక్కడే మరొక సభ నిర్వహిస్తామని, ప్రభుత్వ, పోలీసు చర్యలను ఎండగడతామని హెచ్చరించడం జరిగిందన్నారు. అందుకు ప్రభుత్వం ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను బాధితుని ఇంటికి పంపించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బాధిత కుటుంబానికి మూడు రోజుల్లో చట్ట ప్రకారం రావాల్సిన వాటిని అందిచేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎస్సీ, ఎస్టీ హత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కాలేదని దానిని కోర్టులో తిరస్కరించారని చెప్పడం జరిగిందన్నారు.బర్నబాసు హత్యకేసు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటిగా నమోదు అయితేనే చట్టప్రకారం బాధితులకు నష్టపరిహారం అందించగలుగుతారన్నారు. కానీ నమోదు కాలేదని స్పష్టంగా కనిపిస్తున్నా బాధితులకు పరిహారం చెల్లిస్తాము అని కమిషన్ చెప్పటం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విసికె పార్టీ ఇతర ప్రజా సంఘాలు చేస్తున్న ఉద్యమాన్ని నీరుకార్చే ప్రయత్నాలు మానుకొని ప్రధాన నిందితులైన నన్నపనేని వీరయ్యచౌదరి, అలియాస్ పిల్లయ్యచౌదరి, కఠారి వెంకటరమణలను వెంటనే అరెస్టు చేసి బర్నబాసు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దళిత నాయకులు వి.గురవయ్య, కె.మాణిక్యారావు, తదితరులున్నారు.



# బిపి మండల్ నివేదిక అమలు చేయాలి

### - ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

**పొన్నూరు, నవంబర్ 24,ప్రభాతవార్త:** బిసిల రిజర్వేషన్ల కోసం ఏర్పాటు చేసిన బిపి మండల్ సూచనలను కేంద్ర మంత్రి మండలి ఆమోదించి మూడు దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలుపై కేంద్ర ప్రభుత్వం మీన మేషాలు లెకి ్కంచడం ఘోరమైన తప్పిదమని ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. నిడుబ్రోలు గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1979లో అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ నేతృత్వంలో జనతాపార్టీ ప్రభుత్వం బిసి కులాల ఆర్థిక, సామాజిక, రాజకీ పరిస్థితులకు అనుగుణంగా మండల కమిషన్ ఏర్పాటు ద్వారా బీసీల అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందన్నారు. జనాభాలో 52శాతం పైగా వున్న ఓబీసిలకు 50అంశాలలో రిజర్వేషన్లు కల్పించాలని మండల కమిషన్ సిఫారసు చేసినా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోగా వాటిని 27శాతంకు పరిమితం చేస్తూ నిర్వీర్యం చేసే ధోరణి కనపడడం ఏ మాత్రం శోచనీయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ఓబీసి రిజర్వేషన్లు అమలు చేయడమే ప్రధానమని గుర్తించినా కానీ పాలకులు ఓట్ బ్యాంకింగ్ రాజకీయ నాటకాలు ఆడడం మానడంలేదన్నారు. విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు ప్రారంభించి నాలుగు దశాబ్దాలు అవుతున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలలో కేవలం 9శాతం కూడా బిసిలు లేరని సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో 43మంది ఉండగా కేవలం బిసి సామాజిక వర్గానికి చెందినవారు ముగ్గురు మాత్రమే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ గణంకాల ప్రకారం దేశంలో 2,633బిసి కులాలు ఉన్నా అత్యధిక శాతానికి రిజర్వేషన్ ఫలాలు నేటికీ అందడం లేదన్నారు. పార్లమెంట్‌లో 542స్థానాలు వుండగా బీసిల నిష్పత్తి ప్రకారం 275స్థానాలు ఓబీసీలకు ఎంపిక కావలిసి ఉందని, కానీ నేటికీ 93మంది మాత్రమే అన్ని పార్టీలు కలుపుకుని సభ్యులు ఉన్నారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో వున్న 296 అసెంబ్లీ స్థానాలకు 10స్థానాల్లో బీసీలకు చెందినవారు ఉండాలని, అయితే ఏనాడూ కూడా రెండు రాష్ట్రాలలో 30శాతానికి మించి ఓబీసిలు శాసనసభ్యులుగా ప్రాతినిథ్యం వహించకపోవడం విచారకరమన్నారు.బిపి మౌర్యమండల్ కమిషన్ సిఫారసు అమలుపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం మాత్రమే శరణ్యమని భావిస్తున్నారని త్వరలో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడతామని శంకరరావు తెలిపారు. సమావేశంలో బీసీ సంఘం తెనాలి డెల్టా అధ్యక్షుడు కోటి అనీల్‌కుమార్, ముమ్వా సాంబశివరావు, పాలేటి సుబ్రహ్మణ్యం, గుర్రం ప్రసాద్, షేక్ షఫ్రూ తదితరులున్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన విశ్వజనని ప్రతినిధులు

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంతో పాటు సంస్థ ప్రతినిధులు కలిసారు. ఈ సందర్భంగా వివరాలను బ్రహ్మానందం తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సేవరత్న పురస్కారాలు, అవార్డులు ఇటీవల అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ వివరాలు ఎస్పీ రవిశంకర్‌రెడ్డికి తెలిపి ఆయనను ఘనంగా సత్కారించామని తెలిపారు. జిల్లాలో ఎన్నో కేసుల పరిష్కారించటంలో ఆయన చూపిన చొరవను వారు గుర్తు చేసారు. ప్రజల మన్ననలు పొందిన ఆయనకు తమ ఫౌండేషన్ తరుపున అభినందనలు బ్రహ్మానందంతెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా నేత సుబ్బారావుకు 'ప్రత్తిపాటి' నివాళి

**చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన గుంటు సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. కాగా గురువారం వారి నివాసానికి మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి సుబ్బారావు చిత్రపటాని కి పూలమాలవేసి నివాళులు అర్పి ంచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు, పార్టీనాయకులు షేక్ అజారుద్దిన్,అబ్దుల్‌భాష, శ్రీకాంత్, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## సిఎం సభలో మహిళలు, యువతుల పట్ల పోలీసులు తీరు దారుణం

### -తెదేపా మహిళా నేతల విమర్శ

**చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ముఖ్యమంత్రి జగన్ సభకు మహిళలు, యువతులు నల్ల చున్నీలు వేసుకొని వెళితేవాటిని పోలీసులు తీయించడం దారుణమని టిడిపి మహిళా నేతలు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ నల్లవస్త్రాలు నిషేదిస్తూ వైకాపా ప్రభుత్వం ఎమైనా చట్టం చేసిందా అని వారు ప్రశ్నించారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా వ్యవహరించినముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్‌చేశారు. అయ్యప్ప భక్తులు, ముస్లిం మహిళలు నల్ల దుస్తులు ధరిస్తారని వీటిని గౌరవించాలిసిన భాద్యత అందరిపైనా ఉందన్నారు. అందుకు భిన్నంగా మహిళలను అవమానించేలా పోలీసు అధికారులు వ్యవహరిస్తే మహిళ కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఏం చేస్తున్నారనివారు ప్రశ్నించారు. ప్రజలను చూసి ముఖ్యమంత్రి జగన్ భయపడి పోతున్నారరని, అందుకే ఎక్కడకు వెళ్లినా రెండువేలమంది పోలీసులను కాపలా పెట్టుకుంటున్నారుఅని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, మహిళ నాయకులు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, షేక్ గౌసియా,చెన్నంశెట్టి పద్మ, మిద్దెల వనితాబాయి, అద్దంకి వనిత, రాయి పద్మ, టిడిపి మహిళా కౌన్సిలర్లు కనమర్లపూడి తిరుమల లక్ష్మీ, కూనల ప్రమీల, రాయని హరిత, పార్టికి చెందిన మహిళ నాయకులు పావులూరి అరుణ, వీరకుమారి, షేక్ బషీరున్, షేక్ రేష్మా, అన్నపరెడ్డి లక్ష్మీ, సిద్దాబత్తుని సుబాషిణి తదితరులు పాల్గొన్నారు.



## 'ముస్లీం మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న తెదేపా'

### - మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఆరోపణ

**చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న ముస్లింల మధ్య టిడిపి వారు లేనిపోని విద్వేషాలు రెచ్చగొడుతున్నారని చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు. గురువారం వైసిపి కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటిలకు ఖబరస్దాన్ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందా లేదా అని టిడిపి నాయకులను ప్రశ్నించారు. ఆ భాద్యతను తాము తీసుకొని ఆ విషయాన్ని మా నాయకురాలు దృష్టికి తీసుకువెళితేఆవిడ తన స్వంత డబ్బులు పెట్టి ఆ స్దలాన్ని కొనిస్తే దానిమీద రాజకీయం చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. దుల్హన్, రంజాన్‌తోఫా, పధకాల గురించి వారుమాట్లాడుతున్నారు. మీరు ఆ రెండు పధకాలకు టిడిపి ప్రభుత్వంలో ముస్లింలకు ఇచ్చిన దానికంటే రెండురెట్లు సంక్షేమ పధకాలరూపంలో ప్రతి ముస్లిం కుటుంబానికిఅందించటం జరిగిందని ఆయన తెలిపారు. ఖబరస్తాన్‌కు డబ్బులు ఇవ ్వడమే నేరంలాగా మాట్లాడటం మంచి పద్దతి కాదన్నారు. దానికి మంత్రి విడదల రజిని సొంతడబ్బులు ఇచ్చి కొని పెట్టిన నేపద్యంలో ఆమెను సన్మానించి గౌరవించుకోవడం మా భాద్యతగా భావించి చేశామన్నారు. దీనికి టిడిపికి చెందిన నాయకుల ఇంటికి వెళ్లికూడా కార్యక్రమానికి రమ్మని ఆహ్వానించడం కూడా జరిగిందన్నారు. దానికి రాకపోగా ఇటువంటి విమర్శలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముస్లిం మైనారిటి కార్పొరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వైయస్‌ఆర్‌సిపి మైనారిటి నాయకుడు సయ్యద్ సిరాజ్, మొగలు ఉస్మాన్, సాపా సైదావలి, వైసిపి ముస్లిం మైనారిటికి చెందిన కౌన్సిలర్లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఈద్గాకు విరాళం ఇవ్వటం చాలా సంతృప్తిగా ఉంది: షేక్ జాన్‌సైదా

**చిలకలూరిపేట,నవంబర్24,ప్రభాతవార్త:** ఈద్గా నిర్మాణానికి రూ లక్ష విరాళం ఇవ్వడం చాలా సంతృప్తిగా ఉంది అని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. గురువారం మండలంలోని రాజాపేటలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఈద్గాకు రూ లక్ష విరాళం ముస్లిం పెద్దలకు అందచేశారు. అనంతరం గ్రామంలోని 20మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ 2వేల చొప్పున ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాదెండ్ల మండల అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి, హిదయ్‌తుల్లా, షేక్ కరిముల్లా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గన్నారు.



## గణపవరం సచివాలయంలో ఎమ్డీఒ ఆకస్మిక తనిఖీ

**నాదెండ్ల,నవంబర్24,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం సచివాలయాన్ని యంపిడిఓ జాకీర్‌హుస్సేన్ ఆకస్మిక తనిఖీచేశారు. గురువారం గణపవరంలో ఉన్న 3వసచివాలయాన్ని ఆయన తనిఖీచేసి సచివాలయంలోని రిజిస్టర్స్, మరియు రికార్డులు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో యంపిడిఓ కార్యాలయం సిబ్బంది, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని ముత్తనపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తనపల్లి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశామన్నారు. మొత్తం గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఉన్న 400 ఇళ్ళకు సంబంధించి గడిచిన మూడేళ్ళ కాలంలో ప్రభుత్వం నుండి అందిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. అదే విధంగా త్రాగునీటికి సంబంధించి నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాశ్వితంగా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా రూ.74 లక్షలతో కాకాని చెరువు నుండి మంచినీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందన్నారు. రూ.34 లక్షలతో కాకాని చెరువు నుండి గ్రామానికి పైపులైన్ ఏర్పాటుకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. నాడు - నేడు పథకంలో రూ.16 లక్షలతో పాఠశాలను అభివృద్ధి చేశామన్నారు. అదే విధంగా పాఠశాలలో చిన్నారుల కొరకు ఆటస్థలాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం వెంకట్రావు, పిల్లి ఓబుల్‌రెడ్డి, వెంకటేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి, టి.సుధాకరరెడ్డి, సూపరింటెండెంట్ నాగిరెడ్డి, మాజీ పాలకమండలి సభ్యులు, బ్యాంక్ మేనేజర్లు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. హుండీల ఆదాయం రూ.49 లక్షల 865లు వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది పూజా, టిక్కెట్లు, హుండీలు, ప్రసాదాలు, ఇతర ఆదాయం రూ.కోటి 53 లక్షల 35వేల 945లు వచ్చిందన్నారు. ఈ ఏడాది కోటి 85 లక్షల 21 వేల 768లు ఆదాయం రావడం జరిగిందన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది రూ.31 లక్ష 85వేల 823లు అదనంగా రావడం జరిగిందన్నారు. అదే విధంగా 255 గ్రాముల వెండి, ఐదు గ్రాముల 600 మిల్లీ గ్రాముల బంగారం స్వామివారికి భక్తులు సమర్పించారని ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు.



## తెలుగుదేశం పార్టీ సమావేశం

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారని వారు విమర్శించారు. వారి కష్టాలను తెలిపేందుకు ప్రత్యేకంగా పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రచారకార్యక్రమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మపై ప్రత్యేక దృష్టి పార్టీ శ్రేణులు పెట్టాలని వారుఅన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలలో చైతన్యం కల్గించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జివి ఆంజనేయులు, డాక్టర్ అరవిందబాబులతో పాటు జి కోటేశ్వరరావు, గొట్టిపాటి జనార్దన్‌బాబు, కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు సహాయం చేయటమే నిజమైన క్రిస్మస్

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** పేదలకు సహాయం చేయటమే నిజమైన క్రిస్మస్ పర్వదినమని స్దానిక టౌన్ చర్చి కమిటి అధ్యక్షులు పంగులూరి విజయకుమార్ అన్నారు. గురువారం స్దానిక చర్చిలో నిత్యవసర సరుకులు అందించారు. వివరాలను అధ్యక్షులు విజయకుమార్ తెలిపారు. 120 సంవత్సరాల చరిత్ర కల్గినచర్చిలో ఇతరులకు సేవ చేయటం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏసుక్రీస్తు తెలిపిన విధంగా శత్రువును సైతం ప్రేమించే గుణం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని కోరారు. త్వరలో చర్చి పూర్తి స్దాయి నిర్మాణ పనులు అవ్వాలని అకాంక్షించారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు మల్లెల అశోక్, తలారి నాని, ఆనంద్ బెంజిమెన్, సుందర్‌రావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి-మౌళిక వసతులు

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అక్కడి ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం 60అడుగుల రోడ్డు, బ్యాంక్ కాలనీ, గాంధీనగర్, విద్యానగర్, లింగంగుంట్ల ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్దానికులను కలిసి మాట్లాడారు. అదే విధంగా సమస్యలు అడిగితెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా కలిసిన ప్రాంతాలలో త్రాగునీటి పైపులైన్‌లు, డ్రైన్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాంధీ నగర్‌లో రూ.50లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా శానిటేషన్, త్రాగునీరు పురపాలకసంఘం నుండి కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమిరెడ్డికొండారెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పొన్నపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇనిమెళ్ళలో గడప-గడపకు మన ప్రభుత్వం

**ఈపూరు,నవంబర్24,ప్రభాతవార్త:** వైకాపా పేదలకు ఉపయోగకరమైన అనేక పధకాలను అమలు చేస్తూ సంక్షేమ రాజ్య పాలన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి బుచ్చయ్య, జెడ్పిటిసి చౌడయ్య, మండల వైకాపా కన్వీనర్ దేవరాజ్, ఈపూరు సొసైటీ ప్రెసిడెంట్ బొల్లా బుజ్జి, సీనియర్ నాయకులు వెంకటహనుమయ్య, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీ, ఎస్సీ, బీసీల అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు తుమ్మారామిరెడ్డి

**వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త:**

బొల్లాపల్లి మండల మాజీ ఎంపిపి స్వర్గీయ తుమ్మా రామిరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక నర్సరావుపేట రోడ్డులోని ఆయన కాంస్య విగ్రహానికి వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ బొల్లాపల్లి మండల అభివృద్ధికి తుమ్మారామిరెడ్డి మరువలేని సేవలు అందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. నాయకుడుగా, మానవతావాదిగా తుమ్మారామిరెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని మక్కెన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో తుమ్మారామిరెడ్డి కుటుంబసభ్యులు, చింతలచెరువు వెంకిరెడ్డి, మూలే వెంకటేశ్వరరెడ్డి, ములకారామతులసిరెడ్డి, గంధం బాలిరెడ్డి, తుమ్మా కొండారెడ్డి, తుమ్మా కోటిరెడ్డి, తుమ్మా వెంకటరెడ్డి, అభిమానులు భారీగా పాల్గొని నివాళులర్పించారు.

**బొల్లాపల్లి........**మండలంలోని వెల్లటూరు గ్రామంలో తుమ్మారామిరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజలకు అండగా ఉండి తుమ్మారామిరెడ్డి చేసిన సేవలను నాయకులు బత్తి గురవయ్య, తుమ్మాకోట్టి తదితరులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, సర్పంచ్ చిన్న వీరయ్య, పాపులమ్మ, నరసింహారావు, లక్ష్మీనారాయణ, అమరేసు నరసింహారావు, రాజశేఖర్‌రెడ్డి, సాయిబాబు, సాంబిరెడ్డి, గూండ్ల వెంకయ్య, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు.



## వినుకొండ మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గంకు ఎమ్మెల్యే అభినందనలు

**వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ వ్యవసాయమార్కెట యార్డు నూతన పాలకవర్గం ఛైర్మన్ బత్తుల వెంకటేశ ్వర్లు (చిన్నబ్బాయి), వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, 20 మంది పాలకవర్గం సభ్యుల సన్మాన అభినందన కార్యక్రమం గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా నూతన పాలకవర్గం సభ్యులను శాలువాలతో సన్మానించి అభిన ందించారు. బొల్లా మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు పాలకవర్గం మరింత కృషి చేసి యార్డు అభివృద్ధికి తోట్పడాలన్నారు. ఛైర్మన్ చిన్నబ్బాయి, వైస్‌ఛైర మ్న్ రామారావు, సభ్యులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



## వినుకొండలో రాష్ట్ర స్థాయి చిత్రకళా పోటీలు

**వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త:** బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్, కె.కె. మిత్రమండలి సంయుక్తంగా జస్టిస్ట్ ఆర్ట్స్ అకాడమీ వినుకొండ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న స్తానిక నిర్మలా బాలికోన్నత పాఠశాల నందు రాష్ట్ర సా ్థయి చిత్రకళా ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు బి.వి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఈ మేరకు గోడపత్రులు ఆవిష్కరించారు. పాల్గొనదలచిన వారు ఈ నెల 30వ తేది లోపు ఎంట్రీ ఫీజు చెలి ్లంచి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 9010709282, 9848469694 సంప్రదించాలన్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం ముగింపు

**వినుకొండ,నవంబర్24,ప్రభాతవార్త:** కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్థానిక శ్రీనివాసనగర్ వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నందు తెల్లవారుజామున పోలిస్వర్గం కోనేరు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు వేకువజామున ఆలయానికి చేరుకొని పూజలు చేసిన అత్యంత భక్తిశ్రద్ధలతో పోలిస్వర్గం కోనేరులో దీపాలు విడిచారు. ఆలయ కమిటీ బృందం రెడ్డి బంగారయ్య, సి.వి కృష్ణయ్య, కాళ్ళ కోటేశ్వరరావు తదితరులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



## వేల్పూరు జెడ్పి స్కూల్ సైన్స్ ప్రదర్శన

**శావల్యాపురం,నవంబర్24,ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. వీటిల్లో 5 ఉత్తమ ప్రదర్శనలు ఉపాధ్యాయులు ఎంపిక చేశారు. ఎంపికి కాబడిన విద్యార్థులు డిసెంబర్ 12, 13 తేదిల్లో జరిగే మండల స్థాయి సైన్స్ ప్రదర్శనలో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు. ఇంచార్జి హెచ్‌ఎం అనిత, పీఎంసి ఛైర్మన్ పి. శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్ రత్నలత, బి. శివనాగేశ్వరరావు, పి. వినయ, పిటి గురుబాబు తదితరులు విద్యార్థులను అభినందించారు.



## ఘనంగా ఉక్కు సత్యాగ్రహం ఆడియో రిలీజ్

**మాచర్ల, నవంబరు 24:** మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో గురువారం ఉక్కు సత్యాగ్రహం సినిమా ఆడియో రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన వేములు శ్రీనివాసరావు ఈ సినిమాకు రచయిగా వ్యవహరించగా, వెల్దుర్తికి చెందిన సత్యారెడ్డి దర్మకత్వం, నిర్మాతగా వ్యవహరించారు. రింగురోడ్డు నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జని ్మంచి నిర్మాతగా, దర్శకుడిగా, నటుడిగా సత్యారెడ్డి ఎదిగారని ప్రశంసించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్, కొమ్మారెడ్డి గిరిధర్‌రెడ్డి, గాదె రామకృష్ణారావు, జింకల నాగేశ్వరరావు యాదవ్, మల్లికార్జున, అనవయ్య, కనక ప్రసాద్, పులుసు సత ్యనారాయణరెడ్డి, పాపిరెడ్డి పిచ్చిరెడ్డి, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చట్టంతో ప్రైవేట్ భూములకు రక్షణ కరువు

### : జి.వి.ఆంజనేయులు

**నరసరావుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రెవిన్యూశాఖలో తీసుకువచ్చిన కొత్త చట్టంతో ప్రైవేట్ భూములకు రక్షణ లేకుండా పోతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వం మిషనరీ భూములను ఆన్‌లైన్‌లో తీసుకురావడం సరికాదన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూ కబ్జాలు పెరిగిపోయాయన్నారు. విశాఖపట్నంలో భూములను దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు ఎక్కడా ఉన్నాయో తెలుసుకొని వాటిని తాకట్టుపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతి కుంభకోణాలు, భూకబ్జాలు, మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నాయని ఆరోపించారు. ఢిల్లీలో మద్యం స్కాం బయటపడుతుందని, కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల జాబితా పరిశీలకుడు సత్యనారాయణకు ఘనస్వాగతం

**చిలకలూరిపేట, నవంబర్24, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణానికి గురువారం వచ్చిన ఎన్నికల జాబితా పరిశీలకులు అయిన ఐఎఎస్ అధికారి యస్ సత్యనారయణకు పసుమర్రు వద్ద చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎన్నికల ఫోటో ఎలక్ట్రోల్ జాబితాలను పరిశీలించారు.



# ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు ఘనస్వాగతం

**చిలకలూరిపేట, నవంబర్24, ప్రభాతవార్త:** చిలకలూరిపేటలో పలు కార్యక్రమాలలో పాల్గొనటానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్‌సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కుపట్టణంలోని సిఆర్ క్లబ్ వద్ద డిపూ్యటి తహసిల్దార్ రవికుమార్ పూలమొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎం వ్యాఖ్యలపై 'జనసేన' నేతల ఖండన

**చిలకలూరిపేట, నవంబర్24, ప్రభాతవార్త :** జనసేన పార్టీని ఉద్దేశించి నరసాపురం బహిరంగసభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను జనసేనపార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి అసమర్ధపాలన వల్లరోడ్డున పడ్డ భవన నిర్మాణ కార్మికులకు డోక్కా సీతారావమ్మ గారి శిబిరాలు ఎర్పాటుచేసి వారి ఆకలి తీర్చిన మేము రౌడీలమా అని ప్రశ్నించారు. కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ లక్ష ఇస్తున్న పవన్‌కళ్యాణ్ రౌడీ సేన అనటం సబబు కాదన్నారు. గుడ్ మార్నింగ్ సియం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో రోడ్ల దుస్దితినిప్రపంచానికి తెలియచేసినందుకు, రాష్ట్రంలో మహిళలపై జరుగుచున్న అత్యాచారాలను, దాడులను ఖండించినందుకు జనసేనను రౌడీసేన అని అంటున్నారా అని ప్రశ్నించారు. జనసేన పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుదని, దళితులపై జరుగుచున్న దాడులను జనసేన పార్టీ ఖండించిందని తెలిపారు. మూడున్నర సంవత్సరాలకాలంలో ప్రజలకు ఏమి చేయలేకపోయారని ఇప్పటికైన రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మంచి పరిపాలన అందిస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో లీగల్‌సెల్ తోట రామాంజనేయులు, చిలకలూరిపేట, ఎడ్లపాడు మండల అధ్యక్షులు పఠాన్ ఖాధర్ భాష, గల్లా వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు మునీర్ హసన్, ఆముదాల లీలాకిషోర్, స్టీల్ అంజి తదితరులు పాల్గొన్నారు.




# నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

**సత్తెనపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నిషేధిత ప్లాస్టిక్ సంచులను శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారధి ఆధ్వర్యంలో సచివాలయ శానిటరీ సెక్రటరీల ద్వారా



వివిధ వ్యాపార దుకాణదారుల నుండి రూ.15 వేలు విలువ చేసే ప్లాస్టిక్ కవర్లు, సంచులు, పేపర్ ప్లేట్స్, వాటర్ గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అమ్మరాదన్నారు. ఈ విషయమై వ్యాపారులకు మున్సిపల్ సిబ్బంది ద్వారా తెలియజేశామని, మరోమారు తనిఖీలలో బయటపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని కమిషనర్ షమ్మీ తెలియజేశారు. కార్యక్రమంలో సెక్రటరీలు లక్ష్మిప్రసన్న, సుధారాణి, వంశీ, గౌరిశంకర్, ప్రదీప్, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు చలికోట్లు పంపిణీ


**అచ్చంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త :** అచ్చంపేట కస్తూరిభా బాలిక విద్యాలయం నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవం సందర్భంగా అమ్మ నాన్న లేని అనాథ పిల్లలకు చలికాలం దృష్టిలో ఉంచుకొని చలి కోట్లు (రావెల గ్రామానికి చెందిన రావెల మారతమ్మ దేవ కర్ణసహాయ సహకారంతో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జోస్నా దీప్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పధాన్ని కలిగి ఉండాలన్నారు. అప్పుడే మనం మన తోటి వారు అందరూ బాగుంటారన్నారు. హెల్ప్ ఫౌండేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వికలాంగులకు, వృద్ధులకు, మహిళలకు అనేక వర్గాల వారి కి తమవంతు బాధ్యతగా సహాయం చేస్తూ ఉండడం అభినందించదగ్గ విషయమన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ఒక మనిషికి మరొక మంచి సహకరించడం మానవతా లక్షణం అని అన్నారు. తనకున్న దాంట్లో పరోపకారముగా సహకారంగా




ఇతరులకు సహాయపడటంలో సంతృప్తి సేవ ద్వారా మాత్రమే లభిస్తుందన్నారు. ఈ ఏడాది వివిధ ప్రాంతాలలో ఉన్న సుమారు 30 మంది సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నరసరావుపేట, చిలకలూరిపేట, రామకృష్ణాపురం విద్యార్థులకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సుధాకర్, వైకాపా అచ్చంపేట పట్టణ అధ్యక్షులు షేక్.సైదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర ఆలయంలో శేష వస్త్రాలతో రావి రాంబాబుకు సత్కారం

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామ శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువై ఉన్న పోలీ అమ్మవారిని కార్తీక మాసం చివరి రోజు వదిలిన సందర్భంగా దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్దలతో 2,500మందికి ప్రసాదం వితరణ చేసిన దాత రావి రాంబాబును దేవస్థానం వారి సౌజన్యంతో ఆలయ పూజాది చేతుల మీదుగా శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. దాత రావిరాంబాబు మాట్లాడుతూ పోలీ అమ్మవారు తనకు ఇష్టమైన దైవమని, తనను తన కుటుంబాన్నే కాక అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరిని కాపాడుతూ ఉంటుందని, తాను భక్తులకు ప్రసాదం వితరణ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, అమ్మవారి దవీవెనలు ప్రతి కుటుంబానికి ఎల్లపుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాళీ ప్రసాద్, కొండవీటి అలెగ్జాండర్, రవి కిరణ్‌కుమార్, రాజు, సంగమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపలో ఘన స్వాగతం

### - ప్రతి ఇంటికి అందిన సంక్షేమం- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి

**సత్తెనపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి ప్రతి నెల ఏదో ఒక సంక్షేమ సాయం అందుతుందని, తద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం 22వ వార్డులో కౌన్సిలర్ శెట్టి ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన గృహిణులు, వృద్ధులు, వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమ లబ్ధి, పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. స్థానికుల నుంచి వచ్చిన సమస్యలను విని సత్వరం వాటికి పరిష్కార మార్గాలు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షల నిధులతో సి.సి.రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పల్లెల్లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. మండలస్థాయి నాయకులు, అధికారుల బృందంతో ఇంటింటికి తిరిగి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో 95 శాతం పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, మీ అందరి ఆశీర్వాదంతో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వార్డుల అభివృద్ధికి నిధులు సమీకరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 362 కుటుంబాలను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్‌మీరాన్, కమిషనర్ కె.షమ్మీ, కౌన్సిలర్‌లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పొత్తిల్లారని మగ శిశువు ముళ్ళ పొదల్లో లభ్యం

**పెదకూరపాడు, నవంబర్ 24 ప్రభాతవార్త :** మానవత్వం మంట కలిసి పొత్తిల్లారని మగ శిశువును ముళ్ళ పొదల్లో వేసిన కసాయి తల్లి వివరాలు తెలియాల్సి ఉంది. పెదకూరపాడు ఇండియన్ గ్యాస్ సమీపంలో మృత శిశువును గ్రామ సింహాలు చీల్చుకు తింటుంటే అటువైపుగా వస్తున్న ఇండియన్ పెట్రోల్ బంకులో పని చేసే కొండపల్లి శివశంకర్ అనే వ్యక్తి గ్రామ సింహాలను చల్లా చెదురు చేసి మృతిచెందిన పొత్తుల బిడ్డను మానవత్వంతో పెరల్ గ్రౌండ్లో సమాధి చేసిన వైనం పెదకూరపాడులో నెలకొంది. ఈ విషయం తెలిసిన ఎస్.ఐ.కృష్ణారావు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మహిళా పోలీసుల ద్వారా డెలివరీ అయ్యే గర్భిణీల లిస్టును పరిశీలించమని సూచించారు.



# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**బెల్లంకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా అమృతలూరు మండలం బోధపాడు ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుపై ఈ నెల దాడి చేసిన కనకాల వంశీ, అతనికి మద్దతుగా నిలుస్తున్న అధికారపార్టీకి చెందిన వీరప్రతాప్‌పై పోలీసులు సెక్షన్ 353 కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీటీఎఫ్ బెల్లంకొండ శాఖ అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వంశీ తన భార్యకు పాఠశాలలో ఆయా పోస్ట్ ఇప్పించాలని ప్రధానోపాధ్యాయుని కోరగా తన పరిధిలో లేని అంశాన్ని నేను చేయలేను అనగా దాడ చేసి గాయపరిచిన అతనిపై సెక్షన్ 353 కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ మండల నాయకులు, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్ల పంపిణీ

**సత్తెనపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సత్తెనపల్లి శాఖ సంయుక్తంగా వావిలాల నగర్ పాఠశాల వద్ద కోమెరపూడి గ్రామానికి చెందిన దివ్వెల గోపినాథ్, ఉమామహేశ్వరిల కుమార్తె అయిన నేహశ్రీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా 20 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. రోటరీ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయిప్రసాద్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు పేద ప్రజల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కలిగిన గోపినాథ్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు శేషగిరిరావు, తడవర్తి నాగేశ్వరరావు, గోపిశంకర్, రోటరీక్లబ్ అధ్యక్షులు పాయసం మహేష్‌బాబు, సెక్రటరీ షేక్.మహబూబ్ సుభాని, ట్రెజరర్ స్వామినాథన్, బాలసుబ్రమణ్యం, సరికొండ రమాదేవి, మాతంగి సాంబశివరావు, ఏపి కన్జ్యూమర్ రైట్స్ ప్రతినిధులు తుమ్మల వెంకటేష్, ఏ.కమలాకర్, షేక్.సుభాని, పవన్‌కుమార్, పాఠశాల విద్యార్థులు దుప్పట్ల గ్రహీతలు పాల్గొన్నారు.



# అంచులవారిపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రాజుపాలెం, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు ఆధ్వర్యంలో పెదకాకాని శంకర కంటి వైద్యశాల వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించారు. గురువారం జరిగిన వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను ఉచితంగా అందించారు. శంకర హాస్పటల్ వైద్యుల నేతృత్వంలో దాదాపు 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వేపూరి స్వామి శంకరరావు, అంచుల పుల్లయ్య, అంచుల సాంబయ్య, అంచుల కృష్ణయ్య, సెక్రటరీ ముక్తార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు జనసేవ సమితి పెదకూరపాడు మండల అధ్యక్షుడిగా హనుమంతరావు నియామకం

**పెదకూరపాడు, నవంబర్ 24 ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించటానికి మా వంతుగా పని చేస్తామని పెదకూరపాడు మండల అధ్యక్షులు తాళ్ళూరి హనుమంతరావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్కేయాదవ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలను ఎవరూ పట్టించుకోవటం లేదని, వారికి అండదండగా ఉండటానికే తెలుగు జనసేవ సమితిని ఏర్పాటు చేశామని, ప్రజల సమస్యలపై వారికి వెన్నుముకగా నిలబడి ఆ సమస్య తీర్చటానికి మా వంతు అండగా నిలబడతామని, రాన్ను రోజుల్లో అన్ని మండలాలకు అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను నియమించి ప్రజల కష్టాలు తీర్చటానికి మరింత కష్టపడి పని చేస్తామని గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్కే యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి, షేక్.బచ్చా శ్రీను, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత , నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.



# పలు అంతర పంటల ద్వారా రైతుకు అధిక లాభాలు

**బెల్లంకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతుకు అధిక లాభాలు పొందవచ్చని క్రోసూరు డివిజన్ మాస్టర్ ట్రైనర్ టి.సైదయ్య అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రంలో క్రోసూరు డివిజన్‌కి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి, ప్రత్తి పంటలు అయిపోయిన తర్వాత భూమి ఖాళీగా ఉండకుండా (పిఎండిస్) 21 రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి భూమిలో చల్లి 45 రోజుల తర్వాత భూమిలో సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది ప్రధాన పంటకు కావలసిన పోషకాలు లభించి పంట దిగుబడి పెరుగుతుందని తెలియ జేశారు. అనంతరం బెల్లంకొండ, రాజుపాలెం, క్రోసూరు మండలాల్లో పని చేస్తున్న ఐసిఆర్‌పి సిబ్బంది రిజిస్టర్లు చిట్టా బుక్కులను పరిశీలించారు. పల్నాడు డిపిఎంయు కె.అమలకుమారి ఆదేశాల మేరకు రబీ సీజన్‌లో ఆయా గ్రామాల్లోని రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చే దిశగా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిప అనంతలక్ష్మి, ఎంసిఆర్‌పి అంజలి, విఏఏ అయ్యప్ప పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### --తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, నవంబరు 24 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టం చేసారు. గురువారం మండల పరిధిలోని అత్తోట గ్రామంలో శాసనసభ్యులు శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, మండల స్థాయి అధికారులు, నాయకులతో కలసి గడప గడపకు వెళ్ళి వారికి ఈ ప్రభుత్వంలో గత 3 సంవత్సరాల నుంచి అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారు వారి కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .వైఎస్సార్ పెన్షన్, వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపుదల, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ భరోసా, వైఎస్సార్ చేదోడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, పీజురీయంబర్స్‌మెంట్, వైఎస్సార్ నేతన్న నేస్తం, సున్నా వడ్డీ రుణాలురైతు భరోసా పథకాలు, ఆరోగ్యశ్రీ సేవలు, పేదలందరికీ ఇల్లు, జలయజ్ఞం, మన బడి నాడు-నేడు, వైఎస్సార్ కంటి వెలుగు, వైఎస్సార్ భీమా, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ కళ్యాణ కానుక, వైఎస్సార్ చేయూత మొదలైన పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీముల ద్వారా ప్రజలకు జగనన్న ఈ ప్రభుత్వంలో చేయాలనుకున్న మంచిని..ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారం కోసం పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని కానీ జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంతరాలు వచ్చిన ఎదుర్కోని ఈ పథకాలను అమలు పరిచారని తెలిపారు. గడప గడప కార్యక్రమానికి ప్రజలు నీరాజనం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్థార్ నాంచారయ్య, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, సొసైటీ అధ్యక్షుడు కొఠారు వరప్రసాద్, వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, నాయకులు కళ్ళం వెంకటప్పారెడ్డి, తుంగల వీరరాఘవులు, దండా చిన్నా, యర్రు వీరయ్య, బొల్లపూడి శ్రీనివాసరావు, యర్రు సూర్యనారాయణ, కటికి గోపీచంద్, యర్రు కిట్టు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలపై పన్నుల భారం మోపిన వైకాపా

### మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర, నవంబరు 24 ప్రభాతవార్త:** వైసీపీ మూడేళ్ళ పాలనలో అన్నిరకాలుగా పన్నులు పెంచి పేదోడిని మరింత పేదవాడిగా మారుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. జనజాగృతి యాత్రలో భాగంగా మండలంలోని అన్నవరం గ్రామంలో పార్టీ నేతలతో కలసి గురువారం ఆయన పర్యటించారు .ప్రభుత్వ వైఫల్యాలను తెలిపే ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనతో పాటు పేద ప్రజల స్ధితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల వలన రైతులకు న్యాయం జరగటం లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెలుగుదేశం పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వైసీపీ పాలనలో ఏపి గంజాయి క్షేత్రంగా మారిందన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా గంజాయి, మద్యం ఏరులై పారుతున్నట్లు తెలిపారు. కృష్ణానది ప్రక్కన ఉన్నప్పటికీ ఇసుక తోలుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇనుము, సిమ్మెంట్, ఇసుక ధరలు పెరగటంతో పేద ప్రజల గృహాలు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, తాతా శివయ్య, దొంతగాని శ్రీను, ఉప్పాల సుబ్బారావు, నక్కా అనిల్, కారుమంచి సురేష్, మేకతోటి పూర్ణచంద్రరావు, తాతా ఆంజనేయులు, కుమ్మరి సాల్మన్‌రాజు, వరికూటి నాగశివరాజు తదితరులు పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** స్థానిక ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ నందు రూ.24లక్షలతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా గురువారం భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేసి విద్యను ప్రతి ఒక్కరికి చేరువ చేసేలా వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాడునేడు క్రింద తెనాలిలో సెకండ్ ఫేజ్‌లో రూ.7కోట్లతో పాఠశాలలను ఆధునీకరించనున్నట్లు తెలిపారు. కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మౌలిక సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ నందు నాడు నేడు సెకండ్ ఫేజ్ క్రింద రెండు అదనపు తరగతులను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర మాట్లాడుతూ విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు అందించేలా నాడు నేడు ద్వారా చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు జి.ఝాన్సీవాణి, ఏ.నాగవేణి, ఎంపీటీసి సభ్యులు ధర్మరాజుల చెన్నకేశవులు, ఇన్‌చార్జి హెచ్ఎం బి.వెంకట్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ నాగమల్లేశ్వరరావు, వెంకట్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# యువ శాస్త్రవేత్త కొత్తమాసు సాయి దివ్యకు ఎమ్మెల్యే అభినందనలు

**తెనాలి, నవంబర్ 24, ప్రభాత వార్త :** ఇటీవల ఇస్రో ద్వారా ప్రైవేటు రాకెట్‌లో పేలోడ్‌ను దిగ్విజయంగా పంపిన పట్టణానికి చెందిన



యువ శాస్త్రవేత్త కొత్తమాసు సాయి దివ్యను గురువారం శాసన సభ్యులు శివకుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గంగానమ్మపేటలోని ఆమె స్వగృహానికి వెళ్ళి ఎమ్మెల్యే శివకుమార్ సాయి దివ్యకు శుభాకాంక్షలు తెలిపి, కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ ఛైర్మన్ స్వర్గీయ కొత్తమాసు తులసీదాస్ మనవరాలు సాయి దివ్య దేశంలో తొలిసారిగా ప్రైవేట్ రాకెట్ ప్రయోగంలో పాల్గొని విజయ వంతం సాధించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సాయి దివ్య కుటుంబ సభ్యులు, కొత్తమాసు కుమార్, చంపకవల్లి రఘురాం, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, గుంటూరు కోటేశ్వరరావు, నాయకులు కటారి హరీష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

